చలికి తల్లడిల్లుతున్న ప్రజలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : గత మూడు రోజుల నుండి వాతావరణంలో మార్పులు సంబంధించి ఉష్ణోగ్రతలు తగ్గడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా వ్యవసాయ రైతులు వ్యవసాయ కూలీలు తమ రోజు వారి పనులకు వెళ్లేవారు సైతం పొలాల వద్ద రోడ్ల వెంబడి చలుగాలు ఒక తట్టుకోలేక గజగజ వణు కుతూ చలి మంటలు వేసుకుంటూ వేడిని ఆస్వాదిస్తు న్నారు. ముఖ్యంగా వృద్ధులు చిన్నారులు చలికి తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి జూనియర్ కళాశాలలో మంగళ వారం సంక్రాంతి సంబరాలు వైభవంగా జరిగాయి. బాలికలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గులో పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ పి రమణారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జె. సురేష్‌రెడ్డి పర్యవేక్షించారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ చూపిన బాలికలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గురవయ్య పద్మజ, రవీంద్ర, హనుమంతరావు, రామరాజు సురేష్, గురవమ్మ, నాగమణి రామ్మోహన్రావు, కోటి సాహెబ్, యేసయ్య, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

బాలికలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ రమణారెడ్డి

బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలో అన్ని ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న సిబ్బంది ఈ నెల 16వ తేదీ నుంచి సరిగా బయోమెట్రిక్ హాజరు వేయాలని ఎంపీడీవో కే.కుసుమకుమారి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బందితోపాటు మిగతా వివిధ శాఖల అధికారుల సిబ్బంది బయోమెట్రిక్ హాజరు ఉదయం సాయంత్రం వేసి అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి పి ఓబులేసు. పశువైద్యాధికారిని ఎం.విజయలక్ష్మి, వైద్యాధికారిణులు వి.జ్యోతి, ఎం జాస్మిన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మధుసూదనరావు, విద్యుత్ ఏయి జే. భూరాజు. హౌసింగ్ ఏఈ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీకి మించి అమ్మితే చర్యలు

విశాలాంధ్ర-అర్ధవీడు : పైర్ల సస్య రక్షణకు వినియోగించే రసాయనాలను ఎమ్మార్పీకి మించి అమ్మితే చర్యలు తీసుకుంటామని పురుగు మందుల డీలర్లను మండల వ్యవసాయాధికారి ఎస్‌కె మహమద్ హెచ్చరిం చారు. నల్ల తామర పురుగుతో చితికిన మిర్చి రైతు శీర్షికన విశాలాంధ్ర సోమవారం ప్రచురించిన కథనానికి అయన స్పందించారు. అర్ధవీడు, పాపినేనిపల్లె లోని ఎరువుల పురుగు మందుల దుకాణాల్లో పలు రిజిష్టర్లను తనిఖీ చేశారు. బిల్లు బుక్కులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలనీ సూచించారు. ధరల వివరాలు నల్లబోర్డు పై పేర్కొనాలని, ప్రతి అమ్మకంపై రసీదు ఇవ్వాలని సూచించారు. రైతులు కోరితేనే వున్న వున్న బయో మందులను అమ్మాలని తెలిపారు.

పీఎంఎఫ్ఎంఈ శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-చీరాల :
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు అవుతున్న ఈ ఆహార ఉత్పత్తులపై శిక్షణ తీసుకొన్న తరువాత సాంకేతిక పద్ధతులతోటి తమ జీవన విధానాన్ని మెరుగుపరుచుకోని, అధిక ఆదాయం పొందాలని ప్రాజెక్టు డైరెక్టర్ అర్జునరావు అన్నారు. చీరాల మండలంలో వైస్సార్కేపి ఆధ్వర్యంలో ఆహార ఉత్పత్తులపై శిక్షణా కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సుబ్బా రావు మాట్లాడుతూ పిఎంఎఫ్ఎంఈ క్రింద 122మందికి నలభైవేలు చొప్పున అప్పు ఇవ్వడం జరిగిందని ఈ మొత్తం 48,80000 ఎన్ఆర్ఎల్ఎం క్రింద మంజూరు అయిందని అన్నారు. 122మందికి మూడు రోజుల పాటు శిక్షణ ఉంటుందని, ఈ కార్యక్రమానికి ట్రైనర్‌గా వెంకట నారా యణ, ఏపీఎం ఎల్‌హెచ్ మోహన్ రావు, పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా కో ఆర్డినెటర్ అంబేద్కర్ డిపియం రవికుమార్, ప్రమీల పాల్గొన్నారు.

సీఎంగా జగన్‌ను మరోసారి దీవించండి

మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన. నవ రత్నాలు నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిదే అని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన దోర్నాల్లోని రెండో రోజు గడపగడపకు స్థానిక అమ్మ వర్షాల బజారు నుండి ప్రారంభించారు. ముందుగా మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి, గంట గురువారెడ్డిలు, శాలువాతో స్వాగతం పలికారు. మండల కేంద్రం అయినా దోర్నాల్లోని గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గ్రామంలో పర్యటిస్తూ ప్రతి గడపకు వెళ్లి అమ్మ బాగున్నారా.... అక్క ఎలా ఉన్నారు.... అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు కదిలారు. అదేవిధంగా అడుగడుగున ప్రజలకు సంక్షేమ పథకాలను గురించి వినిపిస్తూ అలానే ప్రజా ముఖ్యమంత్రి జననేత జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయ లేదా అని ఆరా తీశారు. సీఎంగా జగన్‌ను మరోసారి దీవించాలని కోరారు. అలానే గ్రామస్తులు కొన్ని సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా అక్కడే ఉన్న అధికారులతో వెంటనే చర్చించారు. ఈ సందర్భంగా సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చి దిద్దడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి యొక్క ఆశయమని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి, మైనార్టీ సెల్ నాయకుడు షేక్ అబ్దుల్ మజీద్, ఎంపీపీ గుమ్మా పద్మజ, దోర్నాల సర్పంచ్ చిత్తూరు హారిక, ఎంపీపీ భర్త గుమ్మా యల్లేష్, ఎస్ కిషోర్ కుమార్, జోగి వెంకటనారాయణ, ఎంపీడీవో నాసర్‌రెడ్డి, తహసీల్దార్ ఏ వేణు గోపాలరావు, ఆర్డబ్ల్యూసీ భ్రమరాంబిక దేవి, విద్యుత్ ఏ గోపి, వెలుగు ఏపిఎం పోలయ్య, ఏపీవో అన్నపూర్ణ, ఆయా శాఖల అధికారులు, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే మద్దిశెట్టి

విశాలాంధ్ర-కురిచేడు : కురిచేడు దరిశి నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ మండలంలోని పొట్లపాడు గ్రామములో సోమ వారం రాత్రి జరిగిన శ్రీ రామ యోగి తిరుణాల సందర్భంగా హైస్కూల్ ప్రాంగణములో రాష్ట్రస్థాయి ఎద్దుల పందాలను మంగళవారం ప్రారంభించి అక్కడ నుండి మండలంలోని ఆవులంద గ్రామములో సాయంత్రం నాలుగు గంటలకు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం ప్రభుత్వము ఏర్పాటు చేసిన గడప గడప కార్యక్రమంలో పాల్గొని ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు ఫలాలు మీకు అందుతున్నాయని వివరిస్తూ గ్రామస్తులను పలకరిస్తూ ఆనందంతో ముంచెత్తారు. రైతు భరోసా కేంద్రాలు పిల్లలను బడికి పంపిస్తే ప్రతి పేద తల్లికి సహాయం అందించే దిశగా మోడీ పథకం ప్రతి మహిళకు ఆర్థిక భరోసా కల్పించడం వారి ఆర్థిక స్వలంబనకు వైయస్సార్ ఆసరా పథకము ద్వారా పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి చదువులేనని మన బ్రతుకులు తరతరాలుగా మార్చు శక్తి సాధువులకు ఉంద న్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ బల్లెం వెంకట నరసయ్య కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాసిం రాష్ట్ర మత్స్యకారుల సంగం సలహాదారుడు షేక్ సైదా పీడీసీసీ బ్యాంకు అధ్యక్షులు మర్రి సుబ్రహ్మణ్యం వైసిపి నాయకుడు గొట్టిపాటి బాల కోటయ్య మండల కన్వీనర్ వెంకటసుబ్బయ్య నిమ్మకాయల రాజయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర మున్సిపల్ మంత్రి సురేష్ వెల్లడి

విశాలాంధ్ర-మార్కాపురం : ఉద్యోగుల సంక్షేమ లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. విశ్రాంత ఉద్యోగుల సమావేశం మంగళవారం ఉదయం స్థానిక రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యా లయంలో ఆ సంఘం అధ్యక్షులు ఐ.బాల సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి డాక్టర్ ఏ.సురేష్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు వివిధ రూపాల్లో ప్రజలకు అనేక రకాలుగా ఉత్తమ సేవలు అందించిన విశ్రాంత ఉద్యోగుల సేవలు మరువ లేనివని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించి రావలసిన వివిధ రకాల రాయితీలను, నిధులను మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని గుర్తు చేశారు. మా తల్లిదండ్రులు ఇద్దరు స్వర్గీయ డాక్టర్ శ్యామేల్ జార్జి చెరుకూరి దేరిసమ్మలు ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగులుగా పశ్చిమ ప్రాంతంలో సమర్ధవంతంగా పనిచేసి ఈ ప్రాంత ప్రజల ఆదరాభి మానాలను చూరగోనడం మాకు గర్వకారణంగా ఉందని అన్నారు. పశ్చిమ ప్రాంతంలో పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించాలన్న గొప్ప లక్ష్యంతో నాడు డాక్టర్ జార్జి జిల్లాలో మొట్టమొదటగా మార్కాపురంలో ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించడం జరిగింది ఆయన గుర్తు చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిం చేందుకు అలాగే వారికి ఆర్థిక సహాయ సహకారాలు అందించేందుకు తాము ఎప్పుడూ ముందుంటామని కావున ఎప్పుడైనా తన దగ్గరకు స్వేచ్ఛందంగా రావచ్చని మంత్రి సురేష్ ఉద్యోగులకు సూచించారు. రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఆర్లాడే మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పట్ల రాష్ట్ర మంత్రి సురేష్ ఎప్పుడు సానుకూల దృక్పథంతో ఉంటూ పరిష్కారానికి చొరవ చూపడం అభినందనీయమని అన్నారు. డాక్టర్ జార్జి కుటుంబంతో తనకు అనేక దశాబ్దాలుగా సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఐ బాల సుబ్బారావు మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతంలో జార్జి స్థాపించిన ఇంజనీరింగ్ కళాశాలలో ఎంతో మంది పేద విద్యార్థులు సాంకేతిక విద్యను అభ్యసించి నేడు విదేశాలలో ఉన్నత ఉద్యోగాలు చేస్తూ ఉన్నతమైన జీవితాలను గడుపుతున్నారని గుర్తు చేశారు. అనంతరం మంత్రి సురేష్‌కు విశ్రాంత ఉద్యోగులు పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ రామిరెడ్డి, బాల శంకర్, విశ్రాంతి ఉద్యోగుల అసోసియేషన్ సెక్రెటరీ జయరాం, రిటైర్డ్ తహసీల్దార్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సురేష్‌కు సన్మానం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి సోమవారం, మండల కేంద్రమైన పెద్దదోర్నాలకు విచ్చేసిన, రాష్ట్రపురపాలక పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను పెద్దదోర్నాల మండల ఎంపీడీవో నాసర్‌రెడ్డి, దోర్నాల మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి, కలిసి ఘనస్వాగతం పలికి శాలవతో ఘనంగా సన్మానించారు. కృషి పట్టుదల కార్యదీక్షతో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పరచడంలో మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ముందుకు దూసుకెళుతున్నారని పలువురు అభినందించారు.

మల్లన్న సన్నిధిలో దారపనేని

విశాలాంధ్ర-పామూరు : శుభ కృత నామ సంవత్సరం మంగళవారం సంకట హర చతుర్థి సందర్భాన్ని పురస్కరించుకొని కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. శ్రీశైలం మల్లికార్జున సన్నిధిలో వెలసి ఉన్న అమ్మవారి అభిషేక పూజా కార్యక్రమంలో పాల్గొని వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. తదుపరి మల్లికార్జున స్వామిని దర్శించుకుని ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు దారపనేనికి అందజేశారు. వారి వెంట తిరి వీధి కేశవరావు దంపతులు తిరివీధి రమణయ్య దంపతులు రాయవరపు వరుణ్ దంపతులు తిరివీధి శిఖిత గోగినేని రమణమ్మ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొన్నారు.

జిమ్నాస్టిక్‌లో విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర-కంభం : కంభం వాసవి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 8, 9వ తేదీలలో విశాఖపట్టణంలో జరిగిన రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలలో వాసవి డిగ్రీ కళాశాల మొదటి సంవత్సరం బీకామ్, విద్యార్థిని బొట్ల రంగజయ రెండు బంగారు పతకాలు, సాధించి ఆల్ రౌండ్ చాంపియన్‌గా నిలచింది. పెద్ద నాలకల్వకు చెందిన రంగ జయ గతంలో రాష్ట్రస్థాయిలో 30 జాతీయ స్థాయిలో 4, చాంపియన్షిప్‌లలో గెలుపొందినదని కళాశాల ప్రిన్సిపాల్ కూనా రాము తెలియజేశారు.

ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు నేటి సమాజానికి అవసరం

'ఆర్గానిక్ ఉత్పత్తుల మేళా'లో జడ్పీటీసీ, ఎంపీపీ

విశాలాంధ్ర-తాళ్లూరు : ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు నేటి సమాజానికి అత్యంత అవసరమని జడ్పిటీసి మారం వెంకటరెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావులు అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద మంగళవారం సేంద్రియ ఎరువులతో పండించిన ఆర్గానిక్ ఉత్పత్తుల మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా వచ్చిన జడ్పిటీసి మారం వెంకటరెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావులు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ నేడు ఇబ్బడిముబ్బడిగా వ్యవసాయంలో రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడడం వల్ల ప్రజల ఆరోగ్యం కుంటుపడుతుందని దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులందరూ ప్రకృతి వ్యవసాయ సాగు ద్వారా సేంద్రియ ఎరువులను ఉపయోగిస్తూ పురుగు మందులు, రసాయని ఎరువులు వాడకుండా ఆర్గానిక్ ఉత్పత్తులను పెంచాలని కోరారు. వ్యవసాయ శాఖ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ డి.సుభాషిణి మాట్లాడుతూ నేడు ప్రతి ఒక్కరూ ఆర్గానిక్ ఉత్పత్తుల వైపు దృష్టి సారిస్తున్నారని తాళ్లూరు మండలంలో కూడా వీటిని ఉత్పత్తి చేయడం సంతోషదాయక మని అన్నారు. ఆర్గానిక్ ఉత్పత్తులకు సంబంధించిన వస్తువులు అవసరం ఉన్నవారు ఎల్1 అధికారి నరసింహారావును సంప్రదించాలని దీని కొరకు 91211 47667 నంబర్కు సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాద్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా, ఎంపీడీవో కే యుగ కీర్తి, తాళ్లూరు వైద్యాధికారిణి డాక్టర్ ఎస్ కే ఖాదర్ మస్తాన్ బి, పశువైద్యాధికారి ప్రతాప్ రెడ్డి, యం.సుభాషిణి పాల్గొన్నారు.

14 నుంచి అనంతవరంలో ఎన్టీఆర్ కళాపరిషత్ నాటక పోటీలు

విశాలాంధ్ర-యద్దనపూడి : తెలుగుదనానికి నిలువెత్తు సంతకం నందమూరి తారక రాముడు శత జయంతి వేడుకలలో భాగంగా మండలంలోని అనంతవరం గ్రామంలో ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 18 వరకు ఉభయ తెలుగు రాష్ట్రాల పరిధిలో నాటికల పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాపరిషత్ అధ్యక్షులు గుదే పాండురంగారావు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామస్తుల సహాయ సహకారాలతో ఆ దివ్య పురుషుని శత జయంతి వేడుక ప్రతి తెలుగు వారికి పర్వదినం ఆ యొక్క పురుషునికి నివాళిగా ఆయనకి ఇష్టమైన నాటికల పండుగ నిర్వహిస్తున్నామని అన్నారు. మొత్తం ఐదు రోజులు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. మొదటి రోజు 14న పెట్రో మాక్స్ పంచాయతీ" హైదరాబాద్ వారిచే "పక్కింటి మొగుడు" నాటిక ప్రదర్శన జరుగుతుందని, 15న మిత్ర క్రియేషన్స్ హైదరాబాదు వారిచే అందని ఆకాశం, గంగోత్రి పెదకాకాని వారిచే పేగురాసిన శాసనం, కళాంజలి హైదరాబాద్ వారిచే మనిషి మంచోడే, 16న చైతన్య కళాభారతి కరీంనగర్ వారిచే చీకటి పువ్వు, శ్రీ సాయి ఆర్ట్స్ కొలకలూరు వారిచే గమ్యస్థానాల వైపు, అంజలి రాథోడ్ థియేటర్స్ చిలకలూరిపేట వారిచే నాన్న నేను వచ్చేస్తా 17న యంగ్ థియేటర్ ఆర్గనైజేషన్ విజయవాడ వారిచే రాతిలో తేమ, అభినయ ఆర్ట్స్ గుంటూరు వారిచే అతీతం, ఉషోదయ కళానికేతన్ కట్రపాడు వారిచే యాది,18 న చైతన్య కళ స్రవంతి విశాఖ వారిచే గుడి ఎనక నా సామి, అరవింద ఆర్ట్స్ తాడేపల్లి వారిచే వెండి అంచులు న్యూ స్టార్ మోడల్ థియేటర్ విజయవాడ వారిచే పిపీలికం రసఝరి పొన్నూరు వారిచే గుర్తు తెలియని శవం ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. మొదటిరోజు ముఖ్య అతిథులుగా సినీ దర్శక నిర్మాత వైవిఎస్ చౌదరి, సినీ దర్శకులు అనిల్ రావిపూడి ఎన్టీఆర్ కళాపరిషత్ ఒంగోలు అధ్యక్షులు హరిబాబు ముఖ్య అతిథులు గా పాల్గొంటారని తెలిపారు, ఈ కార్యక్రమంలో గుదే హరి ప్రసాదరావు, గుదె వెంకట సుబ్బారావు, గుదె శ్రీనివాసరావు గుదె తారక రామారావు గుదె పాండురంగారావు, కొరటాల వంశి, నిమ్మల సాంబ శివరావు, మండల సుబ్బారావు పెరవల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నిర్వాహకులు

జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి

ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని కూటగుండ్ల పంచాయతీ నందు దాసరపల్లి గ్రామంలో మంగళ వారం "గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీటీడీ పాలక మండలి సభ్యులు ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ గ్రామంలో పర్యటిస్తూ ప్రతి గడపకు వెళ్లి అమ్మ బాగున్నారా....అక్క ఎలా ఉన్నారు అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు కదిలారు. అదేవిధంగా అడుగడుగున ప్రజలకు సంక్షేమ పథకాలను గురించి వినిపిస్తూ అలానే ప్రజా ముఖ్యమంత్రి జననేత జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయ లేదా అని ఆరా తీశారు.అలానే ఇంకేమైనా పథకాలు అందని కుటుంబాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అలానే గ్రామస్తులు కొన్ని సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా అక్కడే ఉన్న అధికారులతో వెంటనే చర్చించారు. ఎమ్మెల్యే బుర్ర మాట్లాడుతూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి యొక్క ఆశయమని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బల రామిరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, యక్కంటి శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, తిమ్మారెడ్డిపల్లి వైసీపీ ఇంచార్జ్ కస్తాల బాలాజీ, మండల మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబీ,మాజీ సర్పంచ్ పిచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, బెంజిమెన్, ఆదినారాయణ, కత్తి కిషోర్, కత్తి తిరుపాలు, గురుప్రసాద్, కత్తి రాజారావు, ఎంపీడీవో. జి కృష్ణారావు ఎస్సై.జి.కృష్ణపావని, సచివాలయ సిబ్బంది మరియు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల తనిఖీలు

విశాలాంధ్ర - శింగరాయకొండ : శింగరాయకొండ మండలంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈతనిఖీల్లో పలువురికి జరిమానాలు విధించినట్లు ఆశాఖ అధికారులు తెలిపారు. మొత్తం 300 మీటర్లు తనిఖీ చేయగా ఏడుగురు అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్నట్లు గుర్తించి 20వేల రూపాయల జరిమానాను విధించారు. గృహ అవసరాలకు వాడే విద్యుత్‌లో 70మంది అదనపు లోడుతో వాడుతున్నట్లు గుర్తించి 2లక్షల వరకు అదనపు బకాయిను విధించినట్లు అధికారులు తెలిపారు. విద్యుత్ వినియోగంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు, తనిఖీలు చేసే సమయంలో తీసుకోవాల్సిన పద్ధతులపై ఇఇ వీరయ్య విద్యుత్ శాఖ అధికారులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఒంగోలు విజిలెన్స్ అధికారి శ్రీనివాసరావు శింగరాయకొండ ఎడిఇ యుగంధర్, ఎఇ సాంబశివరావు, కందుకూరు ఎడిఇ శ్రీనివాసరావు, ఎఇ విజయబాబు పాల్గొన్నారు.

సంక్రాంతి కప్ విజేత హైదరాబాద్

విశాలాంధ్ర-మార్కాపురం : స్థానిక డాక్టర్ వైఎస్సార్ క్రీడావికాస కేంద్రంలో మార్కాపురం స్పోర్ట్స్ అండ్ యోగ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రాష్ట్రాలస్థాయి షటిల్ బాడ్మింటన్ (మెన్స్ డబుల్స్) టోర్నమెంట్ సంక్రాంతి కప్ విజేతగా హైదరాబాద్ జట్టు నిలిచింది. సోమవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, బాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ ఎ మురళి, సీఐ భీమానాయక్, పంచాయతీరాజ్ ఈఈ పి.రమేష్ బాబులు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ 8, 9 తేదీల్లో నిర్వహించిన పోటీల్లో రెండు రాష్ట్రాల నుంచి 50 అత్యుత్తమ జట్లు పాల్గొన్నాయి. ఉత్తమ ప్రతిభ కనబర్చిన హైద్రాబాద్‌కు చెందిన చైతన్య రెడ్డి, విగ్నేష్ లు ప్రథమస్థానంలో నిలిచారు. విజయవాడకు చెందిన మౌళి, సిద్దార్థల జట్టు రన్నరప్ గా నిలిచారు. మూడు, నాల్గవ స్థానాల్లో గుంటూరుకు చెందిన సాయికుమార్, చంద్రగోపి, కడపకు చెందిన రెహమాన్, ఖాజా జట్లు నిలిచాయి. మొదటి బహుమతిగా 40 వేల రూపాయలను మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి తరపున బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంది నారాయణరెడ్డి, గాండ్ల సంఘం డివిజన్ ఉపాధ్యక్షులు వరికుంట్ల శ్రీనివాసులు, రెండవ బహుమతిగా 30 వేలను కోడి రామ్మూర్తి క్రీడా, ఆరోగ్య సేవా సంఘం అధ్యక్షులు పిన్నిక నాగేశ్వరరావు, మూడవ బహుమతిగా 25 వేలను మాజీ మునిసిపల్ చైర్మన్ వక్కలగడ్డ రాధికామల్లికార్జున్, నాల్గవ బహుమతిగా 20 వేలను ప్రముఖ న్యాయవాది భూపని కాశయ్య, క్వార్టర్ ఫైనల్ చేరిన నాలుగు ఉత్తమ జట్లకు 5 వేల చొప్పున 20 వేలను ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు దొండపాటి మోహన్ రెడ్డి, మార్కాపురం స్పోర్ట్స్ అండ్ యోగ క్లబ్బులు సంయుక్తంగా అందజేశారు. రెండు రోజులపాటు క్రీడాకారులకు, ప్రేక్షకులకు అల్పాహారం, భోజనం అందజేసిన గుండారెడ్డి శ్రీనివాసరెడ్డి సోదరులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ కోశాధికారి అశోక్‌రెడ్డి, మార్కాపురం స్పోర్ట్స్ అండ్ యోగ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు భీమవరం వెంకటేశ్వరరెడ్డి, షేక్ అమీర్ బాషా, ఉపాధ్యక్షులు తిమ్మిశెట్టి సత్యం, జాయింట్ సెక్రటరీ గుంటక సుబ్బారెడ్డి, కోశాధికారి కుందురు శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు.

వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న ప్రజలు

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని రాచర్ల రోడ్డు సాయి క్రిష్ణానగర్, వెంకటేశ్వర కాలనిలో వరుస దొంగతనాలు జరుగు తున్నాయి. తాళాలు వేసిన మొత్తం 5 గృహాల్లో దుండగులు చోరీకి పల్పడ్డారు. షేక్ రసూల్ విద్యుత్ శాఖ ఉద్యోగి గృహంలో 1లక్షా 36 వేల నగదు 3 తులాల బంగారు ఆభరణాలు, రెండు జతల వెండి పట్టీలు చోరీకి గురైనట్లు బంధువులు తెలిపారు. మరో సైనికుని గ ృహంలో 1 జత వెండి పట్టీలు, మాత్రమే చోరీకి గురైనట్లు బాధితురాలు తెలిపింది. మరో సైనికుని గృహంలో 5 వేల నగదు రెండు బాండు పేపర్లు, బ్యాంక్ పసుపుస్తకాలు, చోరీకి గురైనట్లు తెలిసింది. చోరి జరిగిన మరో రెండు గృహాల్లో ఎవరు లేనందున వాటి వివరాలు తెలియాల్సి ఉంది. స్థానికుల సమాచారం మేరకు గిద్దలూరు సిఐ ఎస్ఎమ్‌డి ఫిరోజ్, ఎస్ఐ బ్రహ్మనాయుడు సంఘటన స్థలాలకు వెళ్లి పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే జీవో -1

విశాలాంధ్ర-పీసిపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే తీసుకువచ్చిన నల్ల చట్టం జీవో నెంబర్ 1ని వెంటనే ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నాయకులు బడుగు జనార్ధన్ అన్నారు. మంగళవారం పీసి పల్లి ప్రభుత్వ వైద్యశాల సెంటర్లో జీవో నెంబర్ వన్‌కి వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. బ్రిటీష్ కాలంలో అమల్లో ఉన్న బహిరంగ సభల నిషేధం చట్టం తిరిగి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమల్లోకి తీసుకురావటం దురదృష్టకర మన్నారు ప్రజాస్వామ్య వ్యవస్థలో సభలు సమావేశాలు జరుపుకునే హక్కు ఉందని ఈ చట్టం వల్ల ప్రశ్నించే వారి గొంతు నొక్కటం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో తాపీ యూనియన్లు ప్రభాకర్, తిరుపతిరెడ్డి ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఎమ్మెల్సీ అభ్యర్థి రమణారెడ్డి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేస్తానని, సీపీఎస్ రద్దు చేసే వరకు అహర్నిశలు కష్టపడతానని, 11వ పిఆర్‌సిలో అసంబద్ధతలను సరిచేయించడానికి కృషి చేస్తానని, ప్రతి ఒక్కరూ తనకు సహకరించాలని తూర్పు రాయలసీమ సీమ యంఎల్‌సి అభ్యర్థి రమణారెడ్డి అభ్యర్థించారు. మంగళ వారం సీఎస్‌పురం మండలంలోని అన్ని హై స్కూళ్ల, తదితర పాఠశాలల్లో ఆయన ఉపాధ్యాయులను కలిసి సమస్యల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో బిటిఏ జిల్లా అధ్యక్షులు దద్దాల శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్, నాయకులు తోట శ్రీనివాసులు, ఆనంద్ బాబు, చిన్న వెంగయ్య, నెల్లూరు జిల్లా మాజీ అధ్యక్షుడు పి తిరుపతిరెడ్డి, కె చెన్నయ్య, పి మాలకొండయ్య, డి సుబ్బరాయుడు, జి రామకృష్ణ, హనుమంతరావు, యన్ గాంధీ, జి హరిబాబు, హమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల నిర్వహణలో ప్రధానోపాధ్యాయులు శ్రద్ధచూపాలి

విశాలాంధ్ర-చీరాల : పాఠశాల నిర్వహణ సక్రమంగా అమలు చేయడంలో ప్రధానోపాధ్యాయులు శ్రద్ధ వహించాలని, నాడు నేడు క్రింద ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ల పనితీరుని నిరంతరం పర్యవేక్షణ చేయాలని, పని చేయకుండా ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని డీఈవో పివిజె రామారావు అన్నారు. బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు మంగళవారం చీరాలలోని ఏపీ మోడల్ స్కూల్,కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, భవిత కేంద్రాలని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం జిల్లా సైన్స్ ఫెయిర్ నిర్వహణ కోసం అనువైన ప్రాంతాల గురించి చర్చించారు. డీఈఓ వెంట నాడు నేడు నోడల్ ఆఫీసర్ పి సుబ్రమణ్యేశ్వరరావు, చీరాల మండల విద్యాధికారి డి నాగేశ్వరరావు, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్,కో ఆర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తి,ఆర్పీ రమణ తదితరులు ఉన్నారు.

సబ్‌ప్లాన్ అమలు చేయండి

విశాలాంధ్ర-చీరాల : జనవరి ఆఖరితో ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ గడువు ముగిస్తుందని, మరలా తిరిగి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ను ప్రభుత్వం అమలుచేయాలని, జనాభా ప్రాతిపదికన ఎస్సీలకు 17 శాతం,ఎస్టీలకు ఏడు శాతం బడ్జెట్లో నిధులు కేటాయించి తిరిగి అమలు చేయాలని పలువురు నాయకులు అన్నారు. మంగళవారం చీరాలలోని ఎన్జీవో హెూంలో వివిధ ప్రజా సంఘాల నాయకులతో కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ మీద రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కెవిపిఎస్ రాష్ట్రపార్టీ సభ్యుడు లింగం జయరాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోలా శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బలహీన వర్గాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి గోసాల ఆశీర్వాదం, ప్రజావేదిక రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి యేసురత్నం, ఎమ్మార్పీఎస్ నాయకుడు లక్ష్మీ నర్సయ్య,బీఎస్పీ నాయకుడు జుట్టు భాస్కర్,దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని, సీపీఎం నాయకులు ఎన్ బాబురావు,చీరాల నియోజకవర్గ అభివృద్ధి సాధన సంఘం నాయకులు శీలం రవికుమార్, దేవరపల్లి కోటేశ్వరరావు, ఏ రామారావు జి హరిహరరావు, చిరంజీవి, గోసాల సుధాకర్, జనసేన పార్టీ నాయకులు శివరామప్రసాద్, జ్యోతి రమేష్ బాబు,గొట్టిపాటి కమలాకర్, వైయస్ఆర్ సీపీ నాయకులు నీలం శామ్యూల్ మోజెస్,తదితరులు పాల్గొన్నారు.

'రెడ్‌క్రాస్' సేవలు ఎంతో విలువైనవి

కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఆపదలో ఉన్న వారికి రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఏఎస్ దినేష్ కుమార్ కొనియాడారు. జిల్లాలో ఫ్లోరోసిస్లో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్న 72 మంది బాధితులకు రెడ్ క్రాస్ తరపున వీల్ చైర్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం కొత్త కూర గాయల మార్కెట్ సెంటర్లో ఉన్న ఆ సంస్థ కార్యాలయంలో జరిగింది. ఒంగోలు నగర మేయర్ శ్రీమతి గంగాడ సుజాతతో కలిసి కలెక్టర్ ఈ కార్యక్రములో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రోటరీ, రెడ్ క్రాస్ సేవలను అభినందించారు. జిల్లాలో ఇప్పటికే రూ.4.2 కోట్ల విలువైన అత్యాధునిక రక్త పరీక్షా, రక్తకణాల సెగ్రిగేట్ పరికరాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చే చర్యలు తుది దశకు చేరాయన్నారు. రెడ్ క్రాస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని బాధితులకు ఆయన సూచించారు. రెడ్ క్రాస్ సేవలను మరింతగా వికేంద్రీకరించడానికి దీని సభ్యత్వాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇందు కోసం సచివాలయాల స్థాయిలో ఈ వెలలలోనే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడానికి చర్యలు. తీసుకోవాలని సూచించారు. అదే విధంగా అవయవాల రావంపైనా ప్రజలకు అవగాహన పెంచేలా దృష్టి పెట్టాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇప్పటికే క్షేత్రస్థాయిలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని, వీటితోపాటు రెడ్ క్రాస్ సేవలు కూడా విస్తరిస్తే ప్రజలకు మరింత ఉపయోగ కరంగా ఉంటుందని చెప్పారు. మేయర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి రక్తం కావాలంటే ముందుగా రెడ్డి క్రాపే గుర్తుకు వచ్చేలా సేవలను విస్తృత పరచడం సంతోష కరమన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె ఆకాంక్షించారు. రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ పి.ప్రకాష్ బాబు మాట్లా డుతూ రెడ్ క్రాస్ సేవలను వివరించారు. కేవలం ఫ్లోరోసిస్ బాధితులకు మాత్రమే పరి మితం కాకుండా ఇతర సమస్యలతో నడవలేని వారికి కూడా వీల్ చైర్లు అందించ డానికి చర్యలు తీసుకుంటున్నా మని చెప్పారు. ఔషధ గుణాలు కలిగిన రణపాల మొక్కను ఈ సంద ర్భంగా ఈ ప్రాంగణంలో కలెక్టర్ నాటారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పి.వి.రెడ్డి, డి.ఎం. హెచ్.ఓ. రాజ్యలక్ష్మి, ఎస్.పి.డి- ఆర్. బి.ఎస్.కె. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ భగీరధీ దేవి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు. రెడ్ క్రాస్, రోటర్ ప్రతినిధులు రావి రవి శ్రీనివాస్, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

తుపాను వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ కస్తూరిరెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలంలో ఇటీవల మాండూస్ తుఫానుకు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం త్వరితగతిన ఆదుకోవాలని జెడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డి అన్నారు. మంగళ వారం ఒంగోలులో జడ్పీ చైర్మన్ వెంకాయమ్మ అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సమావేశంలో కస్తూరిరెడ్డి మాట్లాడారు. కనిగిరి మండలంలో ఇటీవల కురిసిన వరుస వర్షాలకు మినుము, సెనగ ,అలసంద, వరి పంట నష్టం జరిగిందని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. సత్వరమే రైతులకు పంట నష్ట పరిహారం వచ్చేలా రాయితీ విత్తనాలు ఎరువులు అందే విధంగా అధికారులు చొరవ చూపాలన్నారు. దీంతో పాటుగా కనిగిరి మండలంలో పలు గ్రామాల్లో కొత్తగా నిర్మించే అంగన్వాడీ కేంద్రాలు అసంపూర్తిగా ఉన్నాయని తరితెగతిన వాటిని పూర్తి చేయాలన్నారు.

డెంగీ కేసు నమోదుతో అప్రమత్తమైన అధికారులు

ఎస్సీ కాలనీలో బ్లీచింగ్ పిచికారి చేస్తున్న పారిశుధ్య సిబ్బంది

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని మారళ్ళ గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు కావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. దీంతో మంగళవారం ఇంటింటికి తిరిగి ఆరోగ్య సిబ్బంది లార్వా సర్వే నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రజలను అప్రమత్తం చేసి నివారణకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఇంటి ఆవరణలో తాగి పడవ వేసిన కొబ్బరి బోండాలు తాగి పడవేసిన డిస్పోజబుల్ గ్లాసులు లేకుండా చేసుకోవాలన్నారు. పాత టైర్లు ఉన్నట్లయితే వాటి నీ తీసివేయాలన్నారు. నీటి తొట్లలో లార్వా ఉన్నట్లయితే గుర్తించి ఆ నీటిని పారబోయాలన్నారు. ఎస్సీ కాలనీలో గ్రామ సర్పంచి గోపన బోయిన వెంకటేశ్వర్లు పారిశుద్ధ్య సిబ్బందిచే బజార్ల వెంట దిబ్బల వద్ద ఇంటి చుట్టుపక్కల బ్లీచింగ్ పిచికారి చేయిస్తున్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికి తిరిగి పరిసరాలను పరిశీలిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ వెంకటరావు, హెచ్‌వి ఎస్కే హుస్సేన్ బి. హెల్త్ సూపర్వైజర్ నాగేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ ఎస్‌కెయం యం సుభాని. గోపనబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త మృతికి నివాళులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని తమ్మినేని పల్లి గ్రామానికి చెందిన ఉగ్ర నరసింహారెడ్డి అభిమాని టీడీపీ కార్యకర్త కర్నాటి విష్ణువర్ధన్‌రెడ్డి ఆదివారం హైదరాబాద్‌లో కార్ యాక్సిడెంట్‌లో మృతి చెందటంతో స్వగ్రామంకి బంధువులు తరలించడంతో విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు నియోజకవర్గ టీడీపీ సినీయర్ నాయకులు దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్‌రెడ్డి, టీడీపీ నాయకులు ఆవుల మాలకొండారెడ్డి, మౌలాషా, చింతగుంట్ల నరేంద్ర, బండి శ్రీను పార్థీవదేహాన్ని సందర్శించారు.

ఫ్యామిలీ ఫిజీషియన్‌తోనే ఆరోగ్యం పదిలం

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామీణ ప్రాంతాల్లోనే ప్రజలకు మీ గ్రామాలలోనే డాక్టర్ వైయస్సార్ క్లినిక్ల వద్ద ఏర్పాటుచేసిన ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా అందిస్తున్న సేవలతోనే మీ ఆరోగ్యం పదిలం అని వైద్యాధికారి సిహెచ్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల జమ్ములమడక గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పెద్ద పెద్ద వైద్యాధికారులచే అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు అందిపుచ్చు కోవాలన్నారు. ప్రభుత్వం ప్రవేటు ఆసుపత్రులకు దీటుగా గ్రామాల్లోని ఫ్యామిలీ ఫిజీషియన్ శిబిరాలు ఏర్పాటు చేసి మంచి 67 రకాల మందులు 12 రకాల టెస్టులు చేస్తూ వైద్య సేవలు అందిస్తున్నారు. ఇలాంటి శిబిరాలకు ప్రజలు వచ్చి వైద్య సేవలు పొందాలన్నారు. ఈ శిబిరంలో 75 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 20 బీపీ 25షుగర్ 2గర్భవతులు 5 బాలింతలు 30 జలుబు దగ్గు జ్వరాలు ఉన్న వారిని గుర్తించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మాంజలి డీఈవో వెంకట ప్రసాద్ ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు భూమి పూజ

భూమి పూజ చేస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు టకరిపాలెంలో మంగళవారం సిమెంట్ రోడ్డు నిర్మించేందుకు కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, కమిషనర్ డివిఎస్ నారాయణరావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ 15 ఆర్థిక సంఘం నిధులతో రూ. 23 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం జరుగుతుందని వివరించారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్ ఏర్పాటు చేయటానికి ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్టు తెలిపారు. కనిగిరి మున్సిపాలిటీ ప్రజలకు మౌలిక వసతులైన తాగునీరు, వీధి దీపాలు ఏర్పాటు, అంతర్గత రహదారులు, డ్రైనేజ్ సౌకర్యాలు కల్పిస్తామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు పులిశాంతి, మాణిక్యరావు, వార్డ్ కౌన్సిలర్స్ శ్రీరామ్ సతీష్, సత్యావతి, దేవకీ రాజీవ్, వైసిపి నాయకులు రామన బోయిన శ్రీనివాసులు పెన్నా ఏడుకొండలు, తిరుపతయ్య, రిజ్వన ఖాలక్, అరుణోదర్, దాసరి మురళి, ముఖరంజి భాష,హస్సన్ పీరా, అల్గోజి మస్తాన్, పేరా హుస్సేన్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లా పరిషత్ స్థాయి సంఘాల సమావేశం

సమావేశంలో డాక్టర్‌పై ఫిర్యాదు చేస్తున్న వేటపాలెం ఎంపీపీ బండ్ల తిరుమల దేవి

విశాలాంధ్ర-వేటపాలెం : ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన మంగళవారం స్టాండింగ్ కమిటీ ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉన్నత అధికారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వేటపాలెం జడ్పీటీసీ, జిల్లా విద్య వైద్య కమిటీ మెంబెర్ బండ్ల తిరుమలా దేవి ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి బుచ్చెపల్లి వెంకాయమ్మకు మరియు జిల్లా డీఎంఎఫ్ఓ విజయమ్మకు వేటపాలెం పీహెచ్సి డాక్టర్ ప్రభాకర్ పై వ్రాత పూర్వకముగా పిర్యాదు చేసింది. డాక్టర్ విధులు సరిగా నిర్వహించడం లేదు అని పేషెంట్స్‌కి సరైన వైద్యం అందించడం లేదని, పేషెంట్స్ మనోభావాలు దెబ్బతినే విధంగా కోపంగా మాట్లాడి ఇబ్బందులకు గురిచేస్తున్నాడని, చుట్టూ పక్కల ప్రాంతం లో ఎక్కువ ఎస్సీ, ఎస్టి, బిసిలవారు ఎక్కువ ఉన్నారని, విద్యార్థులు అవసరం నిమిత్తం సర్టిఫికెట్ మీద అటెస్టె కొరకు వెళితే సంతకం చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, గత రెండు నెలలు క్రిందట ఎమ్మెల్సీ ఎలక్షన్ కొరకు అనేకమంది పట్టభద్రులు సంతకం కోసం వెళితే నేను చేయను అని ఇబ్బంది పెట్టారని, ఒక్కరోజు 150 మంది పైగా వైద్యం కోసం ప్రజలు వచ్చేవారని, ప్రస్తుతం 50 మంది కూడ రావడం లేదని కేవలం ఇతని నిర్లక్ష్యంగా విధులు నిర్వహించడమే కారణమని, వారి మీద విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వేటపాలెం ఎంపీపీ బండ్ల తిరుమల దేవి సమావేశంలో ఫిర్యాదు చేశారు.

రైస్‌మిల్‌పై విజిలెన్స్ దాడులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఉప్పుగుండూరు గ్రామంలో ఓ రైస్ మిల్లుపై విజిలెన్స్ అధికారులు మంగళవారం దాడి నిర్వహించారు అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉన్నట్లు సమాచారం అందడంతో దాడి చేసినట్లు తెలిసింది. అయితే కొంత మొత్తంలో బియ్యాన్ని సీజ్ చేసినట్టు సమాచారం. సీజ్ చేసిన బియ్యాన్ని ఎఫ్‌సిఐ గూడెంకు తరలించారు. సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

గంగవరం వైద్యాధికారిగా డాక్టర్ హేనా

విశాలాంధ్ర-తాళ్లూరు : తూర్పు గంగవరం ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల తాత్కాలిక రెండవ వైద్యాధికారిణిగా డాక్టర్ హేనా మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈ వైద్యశాలలో రెండవ వైద్యాధికారిణిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మృదుల స్వచ్ఛందంగా విధుల నుంచి తప్పుకోగా ఆమె స్థానంలో జిల్లా వైద్యాధికారులు తాత్కాలిక ప్రాతిపదికన డాక్టర్ హేనాను నియమించినట్లు వైద్యాధికారి డాక్టర్ బి రత్నం తెలిపారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ, ప్రజలకు మంచి వైద్య సేవలు అందిస్తానని డాక్టర్ హేనా ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మహిళా పోలీసుల పాత్ర కీలకం

- ఎస్‌ఐ నరసింహారావు

విశాలాంధ్ర-తాళ్లూరు : గ్రామీణ ప్రాంతాలలో శాంతిభద్రతలను కాపాడడంలో నేడు మహిళా పోలీసుల పాత్ర కీలకమైందని స్థానిక ఎస్సై బి నరసింహారావు అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని పోలీస్ స్టేషన్ నందు మంగళవారం మహిళా పోలీసులతో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ నరసింహారావు మాట్లాడుతూ గ్రామ సచివాలయ పరిధిలో విధులు నిర్వహించడం వల్ల మహిళా పోలీసులు ఆయా గ్రామాలలో శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజల మధ్య ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా నేడు వివిధ రకాల సేవ, సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటిని అరికట్టడానికి మీ వంతు కృషి చేయాలని ఆయన తెలిపారు. శాంతి భద్రతల స్థితి గతుల పై మహిళా పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

'జంకె'కు వివాహ ఆహ్వానం

విశాలాంధ్ర - శింగరాయకొండ : తన కుమార్తె వివాహానికి హాజరు కావాల్సిందిగా కోరుతూ రాష్ట్ర వైసిపి వైద్య విభాగం అధ్యక్షులు బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డిని ఆహ్వానించారు. మార్కాపురంలోని జంకె స్వగృహానికి దేవస్థానం చైర్మన్ పామర్తి మాధవరావు, పార్టీ నాయకులు నున్నా బ్రహ్మయ్యతో సహా వెళ్ళిన అశోక్‌కుమార్‌రెడ్డి వివాహ ఆహ్వాన పత్రాన్ని అందచేసి ఆహ్వానించారు.

నిత్యావసర సరకుల పంపిణీ

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : మార్కాపురం నియోజకవర్గం తర్లుపాడు మండలంలోని తుమ్మ చెరువు గ్రామానికి చెందిన షేక్ కాసింబి మరియు కుమార్తె అయిన షేక్ ఫాతిమా పేదరికంతో చాలా ఇబ్బంది పడుతూ వచ్చే పింఛన్ మీద ఆధారపడి జీవనం సాగిస్తూ ఏ పని చేసుకోలేక ఎటువంటి జీవనాధారం లేక కనీసం ఉండటానికి నిలువు నీడలేక బెచ్చల గోడతో నిర్మించిన ఇంటిలో నివసిస్తూ వానకు తడుస్తూ చలికి వణుకుతూ బ్రతుకు జీవనం ఇబ్బందికరంగా మారడంతో వారి ఆర్థిక పరిస్థితిని చూసి చలించిపోయిన "కటకం రాము" అనే దాత సహకారంతో నేడు కాసింబి కుటుంబానికి బియ్యము, కూరగాయలు,నిత్యవసర సరుకులు మరియు దుస్తులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన కటకం రాముకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఇలాగే నిత్యం దాతలు స్పందించి మరెన్నో పేదరికంలో ఉన్న కుటుంబాలను ఆదుకోవటానికి ముందుకు రావాలని హెూంగార్డు చెన్నుపల్లి కాశయ్య తెలిపారు. ఎవరైనా దాతలు స్పందించి ముందుకు వస్తే భవిష్యత్తులో మరెన్నో పేదరికంలో ఉన్న కుటుంబాలను ఆదుకుంటూ నేనున్నాను అంటూ కొండంత భరోసాని కల్పించారు.ఎవరైనా దాతలు సహాయ సహకారాలు అందించాలన్నచో 9603580633 నెంబర్‌ని సంప్రదించవలసిందిగా కోరడమైనది. ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమంలో కరిష్మా, భాను, కురేశా మరియు హెూంగార్డు చెన్నుపల్లి కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాల ద్వారా పేదలందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-అద్దంకి : నవరత్నాల ద్వారా అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌కు దక్కుతుందని శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో గడప గడపకు కార్యక్రమంలో కృష్ణచైతన్య పర్యటించి ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వం నుంచి పొందిన సంక్షేమ పథకాల కరపత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కృష్ణచైతన్య మాట్లాడుతూ ఎన్నికల సందర్భముగా ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను 98శాతం నెరవేర్చారన్నారు. అర్హత ఉండి పథకాలు అందని పేదలు వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే పథకాలు అందిం చేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎల్.ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ దేసు పద్మేష్, కమీషనర్ రవికుమార్, వార్డు కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

కోడిపందేల శిబిరంపై దాడులు

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని పెద్ద ఇర్లపాడు గ్రామ శివారు ప్రాంతాలలో మంగళవారం సాయంత్రం కోడిపందాల శిబిరంపై స్థానిక ఎస్సై ఏ నాగేశ్వరరావు తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. గ్రామ శివారులో కోడిపందాలు నిర్వహిస్తున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ 1800 రూపాయలు రెండు కోళ్లను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశామని తెలియజేశారు. మండలంలో పేకాట కోడి పందాలు జూదం లాంటి క్రీడలు నిర్వహిస్తే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

దళితుల భూములు ఆక్రమించుకున్న దళిత దొరలు

ఎమ్మార్పీఎస్ నాయకులు జేపీ రాజ్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని అరువేముల గ్రామానికి చెందిన ఎస్సీ మాదిగ కులస్తుల భూములు అదే గ్రామానికి చెందిన ఐఏఎస్ విద్యాసాగర్ బంధువులు అయినా అంగల్ కుర్తి శామ్రేడ్ అంగల్కుర్తి పటేల్ అంగలకుర్తి లక్ష్మీ సౌభాగ్యవతి అంగలకుర్తి ఆనందం అను పేర్లమీద బాధితులకు తెలియకుండానే ఆన్లైన్ జరగటం హేమన చర్యగా అని ఎమ్మార్పీఎస్ నాయకులు జెపి రాజు మాదిగ అన్నారు. ఆయన మాట్లాడుతూ సర్వేనెంబర్ 105/1 105/2 106/3ఈ నెంబర్లో సంగటి ముసలయ్య సంగటి తిరుపాలమ్మ పేర్లను తొలగించినారు 105/2. 105/3 106/4 అంగలకుర్తి జోసెఫ్ అనువారు పూర్వికులు వాళ్ళు వారి పెద్దలు నుండి సంక్రమిస్తున్న భూమిని అన్యాయంగా ఈ మధ్యకాలంలో ఆన్లైన్ చేసుకోవడం ఏమైన చర్యని ఆ భూమిలో వాళ్ళ పితరుల సమాధులు బావులు ఉన్నా కూడా ఈ మధ్యకాలంలో ప్రభుత్వము రీ సర్వే చేస్తున్న క్రమంలో ఆన్లైన్ చేసుకొని ఈ భూములు మాయి అని వారి అల్లుడు అయినా పాలపర్తి ఆల్బర్ట్ అనే వ్యక్తి బాధితులను భయాందోళనకు గురి చేస్తున్నారు బాధ్యతలు అన్నారు ఈ విషయము స్థానిక తహశీల్దార్‌కి వినతిపత్రం రూపంలో ఇవ్వడం జరిగింది.

ఎమ్మెల్యే స్వామి గృహ నిర్బంధం

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలంలోని తూర్పు నాయుడుపాలెం గ్రామంలో ఎమ్మెల్యే స్వామిని గృహం నిర్బంధం చేశారు. ఇటీవల నెల్లూరు జిల్లాలో జరిగిన సంఘటనపై కావలి వెళ్ళేందుకు దానికి ఎమ్మెల్యే బాల వీరాంజనేయ స్వామి ప్రయత్నించగా నిర్బంధం చేశారు. విలేకరులతో ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో రాజారెడ్డి పాలన చేస్తున్నాడని అంబేద్కర్ ఇచ్చిన వాక్ స్వాతంత్రం హరించి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నాడని దళితులపై దాడులు చేస్తున్నారన్నారు.

అన్నా క్యాంటీన్‌కి రూ.25వేలు అందజేత

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని మొగల్లూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఆవుల మాల కొండారెడ్డి మన నాయకుడు ఉగ్ర ప్రారంభించిన అన్న క్యాంటిన్ విశ్వ విఖ్యాత స్వర్గీయ ఎన్టీ రామారావ్ వర్ధంతి నాడు అన్నదానం చేయుట నిమిత్తం ఒక రోజుకు 25000 రూ.నగదును ఆదివారం రోజున వెలిగండ్ల పార్టీ కార్యాలయంలో ఉగ్రన్నకి అందించటం జరిగింది. సీనియర్ నాయకులు దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, ఇంద్ర భూపాల్‌రెడ్డి, సాల్మన్‌రాజ్, గవదకట్ల హరికృష్ణ, కర్నాటి భాస్కర్‌రెడ్డి, మౌలాలి, మీనిగ కాశయ్య, మోటాటి సుబ్బారెడ్డి, కె. వెంకటేశ్వర్లు, శ్రీనివాసులరెడ్డి, సందడి మాష్టాన్‌రెడ్డి, జి.సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకట నారాయణరెడ్డి, బొబ్బ నాగభూపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

'ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి'

విశాలాంధ్ర-వినుకొండ: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు సోమవారం రాత్రి "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని పట్టణ టీడీపీ అధ్వర్యంలో వినుకొండ పట్టణంలోని 13 వార్డులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి గత మూడున్నరేళ్లుగా జగన్ పాలనలో తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కరపత్రాల ద్వారా తెలియజేశారు. మాతో కలిసి పోరాడేందుకు "9261292612" నెంబర్‌కి మిస్డ్ కాల్ ఇచ్చి ఈ వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలు దేశవ్యాప్తంగా తీసుకెళ్లనున్నామని ప్రజలకు తెలియజేశారు. పట్టణ నాయకుల, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోడల్ టెస్ట్ పేపర్స్ పంపిణీ

విశాలాంధ్ర-విను కొండ: ఈపూరు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో 10వ తరగతి విద్యార్థు లకు యుటిఎఫ్ ముద్రించిన 10వ తరగతి మోడల్ టెస్ట్ పేపర్స్ బుక్లెట్స్ వినుకొండ విశ్వ సాయి జూనియర్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ యడవల్లి శ్రీనివాస్ శర్మ సహకారంతో ఉచితంగా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు గురించి ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టి వారికి ఎంతో మేలు జరిగే విధంగా కృషి చేస్తున్నారని కృతజ్ఞతలు తెలియజేశారు.

కోడి పందేలు ఆడుతూ పట్టుబడిన వారిపై నిఘా ఉంచాలి

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర-చీరాల : సంక్రాంతి పండుగ రోజులలో కోడి పందేలు, జూదం వంటి ఆ సాంఘిక కార్యకలాపాలు గురించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వెంటనే స్టేషన్ ఎస్హెచ్ఓకి తెలియజేయాలని, గతంలో కోడిపందేలు ఆడుతూ పట్టుబడిన వారిపై నిరంతర నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. మంగళవారం బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ చీరాల రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ నిర్వహించారు. ముందుగా సిబ్బంది వద్ద నుండి గౌరవ వందనం స్వీకరించి,స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. తదనంతరం ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ వార్షిక తనిఖీలలో భాగంగా చీరాల రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేయడం జరిగిందని స్టేషన్ పరిధిలో ఎటువంటి నేరాలు జరుగు తున్నాయి. విచారణ దశలో ఉన్న కేసుల దర్యాప్తు ఏ విధంగా సాగుతుంది, కేసులను చేదించడంలో అధికారుల పురోగతి ఏ విధంగా ఉంది,స్టేషన్ పరిధిలో నాటుసారా తయారు చేసేవారు ఎవరు,ఏ ప్రదేశాలలో నాటు సారా తయారు చేయడానికి అవకాశం ఉంది అనే అంశాలపై అధికారులకు సూచనలు ఇచ్చామని అన్నారు. రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 216 వ నెంబర్ జాతీయ రహదారి వెళుతున్నందున రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి తీసుకోవలసిన ముందస్తు చర్యల గురించి,స్టేషన్ ఎస్ హెచ్ఓ,సిబ్బంది,గ్రామ సచివాలయ మహిళా పోలీసుల పనితీరును గురించి సమీక్షించామని అన్నారు. చీరాల రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ/ వార్డు సచివాలయ మహిళ పోలీసులతో, స్టేషన్ పోలీస్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై వారు చేస్తున్న విధుల గురించి,"మహిళా పోలీస్ డ్యూటీ ట్రాకర్" వెబ్ సైట్ లో వారి రోజువారి విధుల వివరాలను పొందు పరుస్తున్నారా? లేదా?, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి నేరాలు జరుగు తున్నాయి, రౌడీలు సస్పెక్ట్‌లు, పాత నేరస్తులు ఎవరు ఉన్నారు,వారి కదలికల గురించిన వివరాలను, స్థల వివాదాలు, కుటుంబ తగాదాలు, వర్గ విభేదాలు గురించిన సమాచారాన్ని, గతంలో ఎటువంటి నేరాలు జరిగాయన్నారు. కార్యక్రమం అనంతరం జిల్లా ఎస్పీ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ వార్షిక తనిఖీలు చీరాల సబ్ డివిజన్ ఎస్డిపిఓ పి శ్రీకాంత్, చీరాల రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి సోమశేఖర్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఏ.శ్రీనివాస్, ఎస్పీ సిసి హరికృష్ణ పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వ ర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ శీలం శ్రీనివాసరావుకు వినతిపత్రాన్ని అందజేశారు.

అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని పర్యవేక్షణ పేరుతో వేధింపులను ఆపాలని వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని గ్యాస్ ప్రభుత్వం సరఫరా చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షల రూపాయలు ఇవ్వా లని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 1ని రద్దు చేయాలని వినతి పత్రములో పేర్కొన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎం ధనలక్ష్మి, రాధ, నాగలక్ష్మి, నాగేంద్రం, అంజమ్మ, నారాయణమ్మ, అనంతలక్ష్మి పాల్గొన్నారు.

చందలూరు గ్రామంలో భూములు రీ సర్వే

విశాలాంధ్ర-జె పంగులూరు : పంగులూరు మండలంలోని చందలూరు గ్రామంలో భూమి రీ సర్వే చేస్తున్నట్టు తహశీల్దార్ ఐ పద్మావతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ భూ యజమానులకు ముందుగానే రీ సర్వే జరిగే రోజును తెలియ చేయటం జరుగుతుందని, భూ యజమానులు రీ సర్వేలో పాల్గొని సమస్యలు ఉంటే తెలియ జేయాలని తెలిపారు. రీ సర్వేకి వచ్చే అధికారులకు గ్రామ రైతులు సహకరించి, దగ్గరుండి సర్వే చేయించుకోవాలని కోరారు. ఇప్పటికే ఆలవలపాడు, కోటపాడు సర్వే పూర్తి చేసినట్టు తెలిపారు.

సీఐటీయూ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక సివిల్ సప్లయి గోడౌన్ వద్ద సీఐటీయు జెండా ఆవిష్కరణ మంగళవారం జరిగింది. సీఐటీయు మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల అధ్యక్షులు మురికిపూడి ఆదాము జెండాను ఎగురవేసి వందనం చేశారు. అఖిల భారత సీఐటీయు 17వ మహాసభలు జనవరి 18 నుండి 23 వరకు బెంగళూరులో జరుగుతున్న సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసినట్లు అంజయ్య తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయు నాయకులు సిహెచ్.అంజయ్య, కర్నా క్రిష్ణ, కర్నా హనుమయ్య, ముఠా కార్మికులు పోరుమావిళ్ళ, వెంకటేశ్వర్లు, క్రిష్ణ, కటికల రాజయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పీసీపల్లి : సిఐటియు అఖిలభారత మహాసభల సందర్భంగా పిసిపల్లి బస్టాండ్ సెంటర్లో మంగళవారం సంఘం జెండాను ఆవిష్కరించారు. కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి కార్మికులు సంఘాలు పెట్టుకునే హక్కులను కల్పించాలని సిఐటియు నాయకులు జి సాల్మన్ అన్నారు. కనీస వేతన చట్టం అమలు చేసి నెలకు రూ.24000 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. కాంట్రాక్టు ఉద్యోగుల ందరినీ రెగ్యులర్ చేయాలని ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య తాపీ ఆశ సంఘాల నుండి జి.ప్రభాకర్ ఆశీర్వాదం భాగ్యమ్మ సేన తిరుపతిరెడ్డి ఇజ్రాయిల్ జనార్ధన్ పాల్గొన్నారు.

పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించి సాగు చేస్తున్న రైతుల పొలాలను ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ పరిశోధన కార్యాలయం నుంచి లాం ఫామ్ శాస్త్రవేత్తలు డా.శైలజ, డా.ఎన్.వెంకటలక్ష్మీ బృందం మండలంలోని అమీనాబాదు క్లష్టర్ వేములూరిపా డులో మంగళవారం పరిశీలించారు. గ్రామంలో ఇర్ల వెంకటేశ్వర్లు రైతు మరియు ఐ.సి.ఆర్.పి ప్రకృతి పద్ధతిలో పండించిన ప్రత్తి పంటను వారు పరిశీ లించారు. మట్టి నమూనాలు తీసి పొలంలో పోషక విలువలు తదితర అంశాలపై పరిగణలోకి తీసకొనే నిమిత్తం రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లాం ఫామ్ గుంటూరు, యంగ్ ప్రొఫెషనల్స్ చాందిని, రాజ్య లక్ష్మీ, ప్రకృతి వ్యవసాయ డివిజన్ ఇంచార్జి అన్నామణి పాల్గొన్నారు.

ఫ్రైడే డ్రైడే తప్పనిసరిగా నిర్వహించాలి

విశాలాంధ్ర-తెనాలి : ప్రతి శుక్రవారం జరిగే ఫ్రైడే డ్రైడే కార్యక్ర మాన్ని ప్రతి ఒక్కరూ తప్పని సరిగా నిర్వహించాలని ప్రజలకు దీనిగు రించి అవగాహన కల్పించాలని గుంటూరు జిల్లా మలేరియా అధి కారి టి.ఎం.కె.సుబ్బరాయణం చెప్పారు. తెనాలి ఉపవైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో మంగళవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నీటి నిల్వలు లేకుండా చూచుట, దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలందరూ సహకరించాలని అన్నారు. అసిస్టెంట్ మలేరియా అధికారి డి.రాజునాయక్, వి.పున్నారెడ్డి మాట్లాడుతూ దోమతెరలను ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలని చెప్పారు. అవగాహన సదస్సులో ఫైలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్.ఉమాకాంత్, సీనియర్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీ నరసయ్య, పబ్లిక్ హెల్త్ నర్సు ఎన్.పద్మశ్రీ ఉన్నారు.

సీఐటీయూ మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : సీఐటీయూ అఖిలభారత మహాసభలు జనవరి 18 నుండి 22 వరకు బెంగళూరు నగరంలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మహాసభలు జయప్రదం కోరుతూ పెద్దదోర్నాల మండల కేంద్రంలో సిఐటియు జెండాను సిఐటియు మండల నాయకులు అరుణ్ కుమార్ సిఐటియు జెండాను ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను పై కార్మిక చట్టాల కుదింపు పైన, ప్రభుత్వ రంగ సంస్థల ను కార్పొరేటు సంస్థకు కట్టబెట్టే విధానాలపైన, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా మహాసభలో చర్చ జరుగుతుందని, స్కీం వర్కర్లను రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వ స్కీములకుబడ్జెట్లో నిధి కేటాయింపులు పెంచాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి, కాశయ్య, పెద్దిరాజు, రోషమ్మ, కోటమ్మ, దేవమ్మ ,అచ్చయ్య, బాబు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

జేఎన్టీయూకే స్ట్రాంగ్ ఉమెన్‌గా సీఈసీ విద్యార్థిని అపర్ణ

విశాలాంధ్ర-వేటపాలెం : జేఎన్టీయూ కాకినాడ అంతర్ కళాశాలల పవర్ లిఫ్టింగ్ పోటీలలో స్ట్రాంగ్ ఉమెన్ టైటిల్ను చీరాల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన దుడ్డు అపర్ణ సాధించింది. ఈనెల 7, 8 తేదీలలో రాజాం లో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో 69 కేజీల విభాగంలో బరిలోకి దిగిన అపర్ణ యూనివర్సిటీ రికార్డును బద్దలు కొడుతూ మొత్తం 430 కేజీల బరువును ఎత్తి బంగారు పతకం సాధించడంతో పాటు స్ట్రాంగ్ ఉమెన్‌గా నిలిచింది. అంతేకాదు ఫిబ్రవరిలో అఖిలభారత విశ్వ విద్యాలయాల పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించింది. మంగళవారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి. రవికుమార్ మాట్లాడుతూ ఎంతో కష్టమైన పవర్ లిఫ్టింగ్ లాంటి క్రీడల్లో బాలికలు రాణించటం అరుదైన విషయం అయితే అందులో అనేక రికార్డులు బద్దలు కొడుతూ స్ట్రాంగ్ ఉమెన్‌గా తమ కళాశాలకు చెందిన విద్యార్థిని అపర్ణ నిలవటం హర్షణీయమన్నారు. విద్యార్థినిలకు స్ఫూర్తినిచ్చేలా అపర్ణ సాధించిన విజయం ఆదర్శనీయమన్నారు. కళాశాల క్రీడాకారులకు తగిన విధంగా ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లో కూడా అపర్ణ బంగారు పతకం సాధించాలని ఆకాంక్షించారు. విజేత అపర్ణ మాట్లాడుతూ కళాశాలలో అధ్యాపకులు అందించిన సహకారంతోనే తాను ఈ స్థాయికి ఎదిగానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈసి హెచ్ఓ డి బషీర, పిడి కే.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'ఇదేం కర్మ మన రాష్ట్రానికి'

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ఇదేం కర్మ మన రాష్ట్రానికి ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడురి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు మంగళవారం దోర్నాల పట్టణంలో 4వ వార్డ్‌లో ఇంటింటికీ తిరిగి ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గురించి వివరిస్తూ తెలుగుదేశం పార్టీతో కలిసి పోరాడేందుకు 9261292612 నెంబర్‌కి మిస్డ్ కాల్ ఇప్పించి జగన్ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించడం జరిగింది. మహిళలు సైకో పోవాలి సైకిల్ రావాలి అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు దొడ్డ శేషాద్రి, మండల వాణిజ్య విభాగం అధ్యక్షుడు దేసు నాగేంద్ర బాబు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు కాకర్ల శ్రీను చౌదరి, మండల ఐ టిడిపి అధ్యక్షుడు పవన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు 'క్విజ్' పోటీల నిర్వహణ

విశాలాంధ్ర-కొరిశపాడు : మండలంలోని రావినూతల గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు సంక్రాంతి పండుగ పురస్కరించుకుని విద్యార్థులు విద్యార్థులకు ఆటల పోటీలు క్విజ్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఆటల పోటీలలో గెలుపొందిన వారికి పదివేల రూపాయల విలువైన బహుమతులను హైదరాబాద్ ఫార్మసీలు పనిచేస్తున్న పొన్నూరు అనిల్ కుమార్ నాగసరిత దంపతులు వారి తాత నాయనమ్మ అయినా పొన్నూరు వెంకటేశ్వర్లు మహాలక్ష్మమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అనిల్ కుమార్ తండ్రి రాఘవేంద్ర బహుమతులను క్విజ్ మ్యూజికల్ చైర్స్ రన్నింగ్ కబడ్డీ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అందించి అభినందించారు. ఈ కార్యక్రమం జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెడ్ మాస్టర్ రామాంజనేయులు మాట్లాడుతూ పిల్లల మానస కొల్లాసానికి శారీరిక సంస్థ ఆటలు ఎంతో ఉపయోగపడతాయి ఇలాంటి దాతల సహాయాన్ని ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థినిలు ఉపయోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. మాజీ సొసైటీ ప్రెసిడెంట్ పుట్ట భాస్కర్ రావు మాట్లాడుతూ మన గ్రామంలో ప్రతి ఒక్కరు ఉన్నతమైన స్థానాలు పొంది తమ వంతు బాధ్యత విద్య పరంగా ముందుకు వస్తున్న దాతలకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ పులిపాటి వీరయ్య ఎంపీపీ స్కూల్ హెచ్ఎం విజయ్ కుమార్ టీచర్ బోనిగల శ్రీనివాసరావు ఇంతటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి నటువంటి శ్రీనివాసులుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

హుస్సేన్ ఖాన్ మృతి బాధాకరం

గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జ్ ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని కొత్తకోట పంచాయతీలోని తాళ్లపల్లె గ్రామంలో అనారోగ్యం మరణించిన మాజీ ఆర్మీ ఉద్యోగి, ఆర్ఎంపి డాక్టర్ పఠాన్ హుస్సేన్ ఖాన్ (80) మృతి పట్ల గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి విచారం వ్యక్తం చేస్తూ వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆర్ఎంపి డాక్టర్‌గా చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజలకు సేవలందిస్తూ వచ్చిన హుస్సేన్ ఖాన్ భౌతికంగా దూరమవ్వటం చాలా బాధాకరం అని, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. వారితో పాటు పలువురు టీడీపీ నాయకులు నివాళులు అర్పించారు.

చెంచుగూడెంలో శ్రీకాంత్ బాబు పుట్టినరోజు

విశాలాంధ్ర-రాచర్ల : రాచర్ల మండలం జేపీ చెరువు గ్రామ సమీపంలోని చెంచుగూడెంలో ఎల్బీ బ్రాడ్కాస్టింగ్ చైర్మన్ చీమలదిన్నె శ్రీకాంత్ బాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెంచుల మధ్య కేక్ కట్ చేసి పుట్టినరోజు జరుపుకున్నారు. శ్రీకాంత్ బాబు ఆధ్వర్యంలో చెంచులకు పుట్టినరోజు సందర్భంగా భోజనం ఏర్పాటు చేశారు. తర్వాత వారితో కలిసి భోజనం చేశారు. ఆయనకు గూడెంలో నివసిస్తున్న ప్రజలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణ్, మురళి, నాగేంద్ర, ఆర్వీఆర్, శశి కుమార్ రెడ్డి, నరేష్, నవీన్, శివ, బబ్బులు, వాలంటరీ రాజశేఖర్, రహిమాన్, బాబు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీటీసీకి జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రకాశం జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి పుట్టినరోజు వేడుక పురస్కరించుకొని పలువురు మండల నాయకులు నాగూర్ యాదవ్, జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పోల్లా సుబ్రమణ్యం, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, కటికల వెంకటరత్నం, బిసి సెల్ అధ్యక్షులు యేలిక రమణయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జి రవీంద్రారెడ్డి, దాదా సోమయ్య, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, శ్యామల కృష్ణారెడ్డి తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

14 నుంచి జిల్లాస్థాయి షటిల్ పోటీలు

విశాలాంధ్ర-శావల్యాపురం: మండలంలోని వేల్పూరు గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లాస్థాయి షటిల్ టోర్న మెంట్ నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు లింగా అనిల్ కుమార్, ముండ్లమూరి అవినాష్ మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని కృష్ణుని దేవాలయం వద్ద గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో 14వ తేదీ సాయంత్రం 5 గంటలకు నుంచి ప్రారంభం అవుతాయన్నారు. గెలుపొందిన విజేత లకు మొదటి బహుమతిగా రూ.15,116 శావల్యాపురం మండల అధ్యక్షులు ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, రెండవ బహుమతి రూ.12,116 శావల్యాపురం సొసైటి చైర్మన్ నాగులపాటి చెన్నయ్య, మూడో బహుమతి రూ.10116 బోయపాటి గాంధీ, గట్టుపల్లి చిన్న వీరాస్వామిలు అందించనున్నట్లు తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.300 అని తెలిపారు. వివరాలకు 9703018222, 9550223379 ఫోన్ నంబర్లకు సంప్రదించాలన్నారు.

అధిక విద్యుత్‌తో కాలిపోయిన గృహోపకరణాలు

విశాలాంధ్ర-శావల్యాపురం: మండల కేంద్రమైన శావల్యాపురం గ్రామంలో సోమవారం రాత్రి అధిక విద్యుత్ సరఫరా కావడంతో పోస్టాఫీసు సమీపంలోని పలు నివాస గృహాల నందు వస్తువులు కాలిపోయాని బాధితులు వాపోయారు. సమీపంలోని ట్రాన్స్ఫార్మర్ సమస్య ఉండటం వలన ఈ విధంగా జరిగిందని, దీని వలన స్థానిక శ్రీరామా పబ్లిక్ స్కూల్ నందు బల్బులు కాలిపోగా, దావులూరి కృష్ణ ఇంట్లో ఫ్రిజ్, బాలెబోయిన ప్రసన్నాంజనేయులు ఇంటిలో ఫ్రిజ్, టీవీ, పాలడుగు వెంకటేశ్వర్లు నివాసంలో విద్యుత్ వైర్లు అన్ని కాలిపోయాని గ్రామస్తులు తెలిపారు.

చిరస్మరణీయులు.. బొల్లిముంత అక్కయ్య

విశాలాంధ్ర-వేమూరు : సమాజాభివృద్ధికి, విద్యావ్యాప్తికి జీవితాంతం సేవలందించిన సంస్కృత ఆంధ్ర పండితులు, సంగీత విద్వాన్, ఆయుర్వేద వైద్యులు, బొల్లిముంత అక్కయ్య ప్రజల హృదయాలలో చిరస్మరణీయులని వక్తలు నివాళులర్పించారు. బాపట్ల జిల్లా, వేమూరు మండలం, చదలవాడ గ్రామంలో మంగళవారం జరిగిన వర్ధంతి సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటిం చారు. అక్కయ్య ఆ ప్రాంతంలో పాఠశాలలు లేని కాలంలో చదల వాడ, కాకర్లమూడి, చెముడుబాడులలో ఎయిడెడ్ పాఠశాలలు నెల కొల్పి తన కుమారుడు బొల్లిముంత శివరామకృష్ణతో సహా విద్యా వ్యాప్తికి కృషి చేశారని మాజీ డిప్యూటి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ చందు వెంకటేశ్వరరావు చెప్పారు. పేదప్రజలకు గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్యం చేసిన ఉత్తములన్నారు. స్వాతంత్రోద్యమంలో గాంధీ బాటలో ఆ గ్రామాల్లో ప్రచారం గావించిన వ్యక్తి అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో సి.హెచ్.అమరేశ్వరావు, బొల్లిముంత రాధాకృష్ణ మూర్తి, సర్పంచ్ దాసరి రమేష్, గుంటూరు జిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యువతకు సర్టిఫికెట్లు అందజేత

విశాలాంధ్ర-వినుకొండ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు వివిధ రకాల ఆన్ లైన్, ఆఫ్ లైన్ కోర్సుల్లో శిక్షణ అందిస్తున్న స్కిల్ హబ్ నందు శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు, ఉద్యోగం సాధించిన యువతకు నియామక పత్రాలను శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మంగళవారం అందజేశారు. వినుకొండ పట్టణంలోని ఎస్.జి.కె. గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలోని స్కిల్ హబ్ నందు శిక్షణ పొందిన యువతకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఆశయంతో రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పునన ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ హబ్ ఏర్పాటు చేయనుందని, ఈ హబ్‌లో వివిధ రంగాల నైపుణ్యాభివృద్ధి శిక్షణ పూర్తయిన వారికి సర్టిఫికేట్‌తో పాటుగా ఉపాధి మార్గాలను చూపించడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

'రాజీ మార్గమే రాజ మార్గం'

విశాలాంధ్ర-సత్తెనపల్లి: లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారంలో న్యాయ వాదుల తోడ్పాటు అవసరమని సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి మండల న్యాయసేవాధికారకమిటీ చైర్మన్ డి.నాగవెంకటలక్ష్మి పేర్కొ న్నారు. కోర్ట్ హాల్లో మంగళవారం జరిగిన సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ బుధవారం జరగబోయే జాతీయ లోక్ అదాలత్ గురించి దానిలో ఎక్కువగా సివిల్, క్రిమినల్ కేసులు పరిష్కరిం చేందుకు న్యాయవాదులు తోడ్పాటు అందించాలన్నారు. బార్ అసోసి యేషన్‌లో న్యాయవాదులు లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి న్యాయ విజ్ఞాన సదస్సులకు పాల్గొని వాటి యొక్క లక్ష్యాలను నెరవేర్చే దిశలో వీరి సమిష్టి కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బార్ అధ్యక్షులు మారురి లింగారెడ్డి, ప్రభుత్వ న్యాయవాదులు బగ్గి నరసింహారావు, షేక్ బాలి సైదా న్యాయవాదులు పి.సి.హెచ్ వెంకట కోటయ్య, బి.ఎల్ చిన్నయ్య, చలువాది చిన సత్యనారాయణ, దివ్వెల శ్రీనివాసరావు, బి.ఎల్ లక్ష్మి కోటేశ్వరరావు, యం.ఏడుకొండలు, గంగూరి అజయ్ కుమార్, ఉడుముల విద్యా సాగర రెడ్డి, ఆకుల నాగార్జున, గంటా వెంకట శివ, పెండ్యాల పాల్గొన్నారు.

శ్రావ్య కుటుంబానికి అండగా ఉంటాం: మంత్రి

విశాలాంధ్ర-భట్టిప్రోలు : మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ పంచాయతీ శివారు అద్దేపల్లి గ్రామానికి చెందిన శ్రావ్య మృత దేహాన్ని మంగళవారం రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి కారణాలను తెలుసుకుని కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలా చూస్తానన్నారు. నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించేదిలేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట వేమూరు సిఐ వెంకటేశ్వర్లు, భట్టిప్రోలు, కొల్లూరు, వేమూరు ఎస్ఐలు వై. సురేష్, శామ్యూల్ రాజీవ్ కుమార్, చౌడయ్యలు ఉన్నారు.

వృద్ధురాలికి కలెక్టర్ ఆపన్నహస్తం

విశాలాంధ్ర - బాపట్ల : స్టూవర్టుపురం గ్రామానికి చెందిన వృద్ధురాలికి కలెక్టర్ విజయకృష్ణన్ ఆపన్నహస్తం అందించారు. గ్రామంలో నెలరోజుల క్రితం గ్రామంలో పర్యటించిన సమయంలో రహదారి వెంట ఇల్లు కూడా సరిగా లేక ఇబ్బంది పడుతున్న వృద్ధురాలిని కలెక్టర్ పరిశీలించారు. 66 ఏళ్ల వృద్ధురాలు బల్లాని నాగమల్లేశ్వరి వయస్సు రిత్యా వచ్చిన అంధత్వంతో ఇబ్బంది పడుతుండటాన్ని ఆమె గుర్తించారు. వృద్ధురాలి భర్త వెంకటసుబ్బయ్య మృతి చెందడంతో అప్పటినుంచి ఆమె ఒంటరిగానే ప్రభుత్వం నుంచి వచ్చే పింఛన్‌పై ఆధారపడి జీవిస్తున్నట్లు కలెక్టర్‌కు వివరించారు. తక్షణమే ఆమెకు రెండు కళ్ళు శస్త్ర చికిత్స నిమిత్తం గుంటూరులోని శంకర నేత్రాలయం వారితో మాట్లాడారు. వృద్ధురాలికి ఉచితంగా వైద్యం చేయించి కలెక్టర్ మానవత్వాన్ని చాటుకున్నారు. దీంతో వృద్ధురాలు మంగళవారం కలెక్టర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆమె దీనస్థితిని గమనించిన కలెక్టర్ మరో సహాయం చేశారు. శిథిలమైన పూరి గుడిసెను తొలగించి మంచి నివాసాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఆదేశిస్తూ పక్కా గృహాన్ని మంజూరు చేశారు. గృహ నిర్మాణం కోసం మరో రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని కలెక్టర్ అందించారు. తదుపరి నాగమల్లేశ్వరికి వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ విజయమ్మను పిలిపించి సూచనలు చేశారు.

నకిలీ విత్తనాలతో గిరిజన రైతులు విలవిల

విశాలాంధ్ర-కారంపూడి: రైతులను మోసం చేయడంలో వ్యాపార వర్గాలు ఎప్పుడు ముందుంటాయి. రైతులు ఎక్కువ శాతం నిరక్ష్య రాసులు ఉండటం వ్యాపార వర్గాలకు కలిసి వచ్చే అంశం. రైతులకు నష్టం కలిగితే ఆదు కొని, భరోసా యిచ్చే సంబంధిత శాఖా అధికా రులు కూడా రైతులను పట్టించుకోకపోతే ఆ రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంటుం ది. కారంపూడి తండాకు చెందిన ముగ్గురు రైతులను విశ్వనాథ సీడ్స్ దుకాణంలో హంసతేజ అనే వెరైటి తేజరకం దిగుబడి బాగా వస్తుందని నమ్మించి మిర్చి విత్తనాలను గిరిజన రైతులకు అంటగట్టారు. విత్తనం నాటిన నుంచి మొక్క ఎదుగుదల లేక, తక్కువ దిగిబడి రావడంతో నష్ట పోయామని వారు తెలుసు కున్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని, దుకాణదారు డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గిరిజన రైతులు కోరుతున్నారు.

కొప్పుకొండలో విషాదం

విశాలాంధ్ర-వినుకొండ: పల్నాడు జిల్లా వినుకొండ మండలం కొప్పు కొండ గ్రామానికి చెందిన బైలడుగు అంజయ్య(50) సోమవారం మధ్యా హ్నం మేత కోసం పశువులను తోలు కొని కొప్పుకొండ చెరువు సమీపానికి వెళ్లాడు. పశువులు చెరువులోకి దిగడంతో వాటిని తోలేందుకు చెరువులోకి దిగిన అంజయ్య ప్రమాదవశాస్తు మృతి చెందాడు. దీంతో గ్రామస్తులు సోమవారం సాయంత్రం నుండి చెరువులో గాలింపు చర్యలు చేపట్టడంతో మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో మృతదేహం లభించింది. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మహిళా పోలీస్ ద్వారా విషయం తెలుసుకున్న వినుకొండ రూరల్ ఎస్సై మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు పోస్టుమాస్టర్ నిమిత్తం తరలించారు.

సీపీఐ సభ్యుడు కందిమళ్ల రంగయ్యకు ఘన నివాళి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: వేలూరు గ్రామంలో సీపీఐ సభ్యులు కందిమళ్ళ రంగయ్య మంగళవారం ఉదయం గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన గ్రామ పార్టీ కార్యదర్శి కందిమళ్ల వెంకటేశ్వర్లు సోదరుడు. విషయం తెలుసుకున్న వేలూరు గ్రామ, నియోజకవర్గ నాయకులు రంగయ్య స్వగృహం వద్ద వారి భౌతికకాయాన్ని సందర్శించారు. సీపీఐ ఏరియా కార్యదర్శి నాగభైర రామసుబ్బాయమ్మ పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ సీనియర్ నాయకులు కరణం కోటేశ్వరరావు ఎర్ర కండువాను కప్పి జోహార్లు అర్పించారు. వీరితో పాటు గ్రామ సర్పంచ్ బొంతా తిరుపతయ్య, ప్రముఖ వైద్యులు డాక్టర్ వెల్లటూరి పెద్దబ్బాయి, సీపీఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, తాళ్లూరి బాబురావు, గ్రామ పార్టీ కార్యదర్శి కందిమళ్ళ వెంకటేశ్వర్లు ఉన్నారు.